



డన్‌లప్ పరుపులున్న విశాలమైన మంచం మీద మన్మథక్రీడలో రవంత కనులు వాల్చి... ఆమె...

ఆమె నగ్న ధవళ శరీరంలో నుంచి వెలువడుతున్న తెల్లటి కాంతులలో—

తెల్లగా ప్రకాశమానంగా వెలుగుతున్న జీరో లైట్ కాంతులు విరిసిన్నై —

ఆ గదిని మరింత శోభస్కరం చేస్తున్నవి.

ఆ గదిలో... ఆ మంచం మీద ఈ రాత్రి ఒకటైన ఆ ఇద్దరూ మహా నటులు.

ప్రతి క్షణం ఎంతో విలువైంది... ఓరాజు ఆఫ్ ఫైవ్ హండ్రెడ్... అనుకుంటూ.

రెండు క్షణాలామె కన్నులు మూసుకుంటే సహించలేక ఊపిరి సలుప నీకుండా చేస్తున్న ప్రకాశాన్ని చూసి స్వప్న...

నిస్సహాయతతో రెస్పాన్స్ ఇచ్చి

వెధవ! ఎలా ఉన్నాడో! వాడే—వాడే అనుకుని "మీరు బేగానే ఉన్నారే—కన్పిస్తూంది! మాధవి ఎలా ఉంది?" అన్నది స్వప్న.

శృంగార ప్రపంచంలో తేలుతున్న ప్రకాశానికి ఈ మాటలు రెండూ ఈటెలులా తగిలినాయి. ఈ బిచ్‌కి మాధవి ఎలా తెలుసు?

వాటీజ్ దిస్!

ప్రకాశానికి ఆశ్చర్యం—వణుకూ— భయం. మూడూ ప్రాప్తించాయి.

నే నెవరో గుర్తుకు రాలేదా! అన్నది స్వప్న. నిజంగా ప్రకాశానికి ఆమె ఎవరో గుర్తుకు రావటం లేదు.

కాకినాడ కాలేజీలో బి. ఇ. చదువుతున్న రోజుల్నుంచి ప్రారంభమైన అతడి శృంగార జీవనాధ్యాయపు తెరమీద ఎంతోమంది ఆడవాళ్ళు క్షణకాలం మెరుపుల్లా మెరిసి మాయమవుతూ వచ్చారు.

ఆకాశం ఎన్ని మెరుపులని గుర్తుంచుకుంటుంది! చేతి కందిన పువ్వునల్లా తెంపి వాసన చూసి విసిరేసే వాడికి ఏ పువ్వు, ఎప్పుడు తెంపిందీ ఎట్లా

గుర్తు ఉంటుంది!

అయితే ఇట్లాంటి సరదాలకి డబ్బు పుష్కలంగా ఉండాలి కూడా.

కానీ మన హీరో ప్రకాశానికి డబ్బుకి కొదవ లేదు. ఉద్యోగం రాకముందు అతడు లక్షాధికారి కొడుకు!

ఉద్యోగం వచ్చాక దేశం అతణ్ని మరింత ధనికుణ్ని చేసింది.

ఏది ఏమైనా భారతదేశంలో పుట్టి కొన్ని కొన్ని ఉద్యోగాలని పొందటం ఉందే చాలా అదృష్టమైన సంగతి!

ఇక మనవాడు ప్రకాశం—

కాలేజీ అమ్మాయిలని, అవివాహితలుగా ఉంటూ ఉద్యోగం చేసుకుంటున్న స్త్రీలని, పెళ్ళి అయ్యా భర్తలతో సుఖం లేని డబ్బున్న సంసార స్త్రీలని, అప్పుడప్పుడూ మన్మథ కళా ప్రవీణలైన ఇట్లాంటి హోలెడ్ హైక్లాస్ ఆడవాళ్ళని—

ఈ ఆర్డర్‌లో ప్రిఫెర్ చేస్తూ పెదాలలో తీయని విషం లాంటి ప్రేమ వాక్యాలని వల్లిస్తూ—

డబ్బు తక్కువగా ఖర్చు చేస్తూ ఎక్కువ ఆనందాన్ని పొందాలనే మూలసూత్రాన్ని పాటిస్తూ—

కాలాన్ని గడుపుతోన్న ఇంజనీయరు ప్రకాశానికి—

నిజం చెప్పాలంటే ఇది ఒక హాబీ_స్ అయి కూర్చుంది.

ఒక్కొక్కళ్ళకి ఒక్కొక్క హాబీ_స్ ఉంటుంది.

కొందరికి పేకాట హాబీ_స్.

కొందరికి జంతువుల వేట హాబీ_స్

అన్ని హాబీ_స్‌ల కంటే

ఆడవాళ్ళ వేట — ఆడవాళ్ళతో ఆట ప్రకాశంలాంటి వాళ్ళ హాబీ_స్.

ఇంతమంది ఆడవాళ్ళలో ఈ స్వప్న ప్రకాశానికెక్కడ గుర్తు ఉంటుంది?

"1974 జూన్ 10 సుభద్ర..." ఆమె అసంపూర్తిగా ఆపేసింది.

"అయిదేళ్ళ కిందట... సుభద్ర...ఆఁ... అవును, సుభద్ర" అనుకున్నాడు ప్రకాశం చేతితో జుట్టుని సరిచేసుకుంటూ.

అతడు బి. ఇ. ఫైనలియర్ పరీక్షలు వ్రాసి మామయ్య గారింటికి వెళ్ళిన రోజులు—

మామయ్య కూతురు మాధవి స్నేహితురాలు సుభ. సన్నగా పొడవుగా జాజి తీగలా ఉన్న ఆమె కలువరేకుల వంటి కండ్లతో, పిరుదులమీద ఒయ్యారంగా నటేస్తూన్న వాలుజడతో, అంచు పరికిణీని చుట్టి వక్షోజద్వయం మీద మన్మథ పతాకలా వూగుతూన్న జార్జెట్ ఓణీతో స్వర్గం నుంచి సరాసరి దిగి వస్తూన్న దేవకన్యలా ఉన్న సుభని చూచి—

లోకజ్ఞానం లేని ఆ కన్నెకు ఆశల శిఖరాలను చూపి,

వసంతల పత్తు సందుల్లో సుంచి,

కృష్ణపక్ష తదియ చీకట్లలో,

రాజామాయిపు చెట్ల నీడల కింద

ఆమె తనూవీణను మీటి విశురాలిని చేసి,

మొగలి పూవులా గుబాళిస్తూన్న ఆమె యౌవన సౌరభాన్ని దోచుకుని,

ఆమెలో తన రూపాన్ని ప్రతిష్ఠించి,

ఆమె జీవితాన్ని కృష్ణపక్షం చేసి మాయమయ్యాడు.

ఆ తరవాత అతడికి ఆమె వ్రాసిన ఉత్తరం జ్ఞాపకం వచ్చింది.

ఆ ఉత్తరంలో . . .

ఆమె తన అసహాయకత్వంలో... ఒక కాదెరా ద్రేకని... తండ్రి కాటూనికి అర్హత లేనివాడని, తండ్రి ఆప్పటానికి అసలు ఇష్టపడని వాడిని తండ్రి అనబోతున్నట్లు సగం భయంతో, సగం ఆనందంతో కలిపి ఆ ఫీలింగ్‌ని అక్షరీకరించింది.

ఆ ఉత్తరాన్ని పరపర చించేసి టేబుల్ కింద ఉన్న వేస్ట్ పేపర్ బాస్కెట్‌లో పడేసి ఈ కాస్త చికాకుని పోగొట్టుకునేందుకు ఇంకో లావణ్యవతితో సుఖాన్ని కొనుక్కొందుకు వెళ్ళిపోయు,

తరవాత ఒక సంవత్సరం వరకు ఆ వూరి ముఖమే చూడక,

చివరకు మామయ్య కూతురు మాధవిని లక్ష రూపాయల కట్నంతో పెళ్ళి చేసుకున్న సందర్భంగా ఆ వూరు వచ్చి సుఖంగా మామకూతుర్ని పెళ్ళాడి, పెళ్ళి అయిన నెల్లోజులకి మాధవి మాటల్లో,

సుభ వూరు వదిలి వెళ్ళిపోయినట్లు తెలిసినప్పుడు,

ఒక్క క్షణం లోపల గిల్టీగా ఫీలైనా, పైకి ఒక మహా జ్యోతిష్యునిలా—

"అలాంటి వాళ్ళు అలాగే పోతార్లే" అనేసి మాధవిని దగ్గరకు తీసుకొని ముద్దు పెట్టుకున్న విషయం అతనికి గుర్తొచ్చింది.

అవున్నాయినా ప్రకాశం నీవు సెంట్ పర్సెంట్ కరెక్టు! నీలాంటి గోముఖ వ్యాఘ్రాలు సమాజంలో ఉన్నంతకాలం, ఆడపిల్లలు అసహాయకత్వంతో అణిగిపోయి ఉన్నన్నాళ్ళూ అలాగే పోతారు... కానీ నీ పాపాలు మాత్రం పూరకపోవు. అవన్నీ శాపాలై నిన్ను చుట్టుకునే రోజు వస్తుంది. అనాడూ నువ్వు దూరంగా పోలేవు.

అతడు ప్రస్తుతంలోకి వచ్చి "నువ్వు మళీ ద్రవా" అన్నాడు.

"అవును... ఆ సుభద్ర స్వప్నలెన్ను కరిగిపోయి నామమాత్రంగా స్వప్నగా జన్మెత్తింది. అవునూ మిస్టర్ ప్రకాశం ... ఈనాడు అయిదేళ్ళతరవాత అయిదొందలు మూల్యం చెల్లించి వచ్చావు. ఆనాడు అనాఘ్రాత పుష్పాన్ని ఆస్వాదించి నా జీవనకాలం అంతా ఇట్లాగే బతికేటట్లు చేశావే—దాని కెంత మూల్యం చెల్లిస్తావు..." అందామె అతడి కంక వాడిగా చూస్తూ.

ఆంధ్రదేశంలో కుగ్రామంలో

సంప్రదాయ సిద్ధమైన కుటుంబంలో ఉన్న పదహారేళ్ళ అమ్మాయిని

మాటల గారడీతో మోసగించి

కన్నవారినీ ఉన్న వూరినీ వదిలిపోయేట్టు చేసి, ఆడదాని మనస్సు కపలే విరుద్ధంగా రోజు కొకడితో జీవితాన్ని గడిపేటట్లు చేసిన ప్రకాశం "ఆరో జామె అంగీకరించింది కాబట్టే వూంకేవే కోరిక తీర్చుకున్నాను తరవాత ఆమె కర్మ ప్రకారం జరిగింది. ఇవ్వాళంటే రేటు ఇంత అన్నారు కాబట్టి ఇచ్చాను" అనుకుంటూ తన్ను తాను సమర్థించుకుంటూనే.

"పెళ్ళి చేసుకుంటానని ఆమెని నమ్మించావు. అసహాయురాలు కాబట్టి లొంగింది! ఆడవాళ్ళ అసహాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని, వాళ్ళని బజారుపాల్చేసే నీవూ ఒక మనిషివేనా!" అని అంతరాత్మ చీవాట్లు పెడుతూంటే ప్రకాశం మంచం మీద నుండి లేచి బట్టలేసుకుని బయటకు నడిచాడు.

ప్రతి వస్తువుకీ ఇంతని ఫిక్సెడ్ రేట్లు ఉన్న ఈ ఆధునాతన ప్రపంచంలో—

ఒక్క ఆడదాని మానానికే ఫిక్సెడ్ రేట్ లేదు! అన్నెమూ పున్నెమూ ఎరుగని ఒక ఆడపిల్లని మోసగించినందుకు, చెరిచినందుకు మూల్యం ఎవరు నిర్ణయిస్తారు!

ఎవరు? ఎవరు! వారెవరు? *

